


# ప్రజాస్పూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 04-06-2026 | సంపుటి - 28 | సంచిక -09 | రూ : 4 | పేజీలు: 8


## కాంగ్రెస్ పాలన డిజాస్టర్



- తెలంగాణకు మొదటి శత్రువు ఆ పార్టీనే
- రాష్ట్రంలో మోదీ, రేవంత్ జోడీ ప్రభుత్వం
- తెలంగాణ ఓజీ.. కేసీఆర్
- పవన్ కల్యాణ్ గుర్తుపెట్టుకో.. తెలంగాణ ఇక్కడి భూమిపుత్రుల జాగీరే
- 'మీట్ ది ప్రెస్'లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్: ''తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. పాలన మాత్రం డిజాస్టర్. దశాబ్దాల తరబడి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టి చంపింది.. వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగొన్నది.. చివరకు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కూడా ఆ పార్టీనే'' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ సినిమా 'ఓజీ'ని ప్రస్తావిస్తూ.. 'తెలంగాణ ఓజీ.. కేసీఆర్. రాష్ట్రాన్ని రక్షణ కవచంలా ఆయన కాపాడుకుంటారు. తరువాయి 2లో




## మా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వండి...

- జర్మనీ ప్రతినిధి బృందాన్ని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- తెలంగాణ-జర్మనీలోని తురింగియా రాష్ట్రం మధ్య ఎంఓయూ

హైదరాబాద్: పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా తెలంగాణ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జర్మనీలోని తురింగియా రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) మారియో వొయిక్ట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన తరువాయి 2లో

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం.. 21 మంది సజీవ దహనం

- లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు
- 37 మందిని కాపాడిన పోలీసులు
- మంటల్ని అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- చనిపోయిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రధాని 2లో





2లో

## మోదీ ప్రస్థానం.. నెహ్రూ రికార్డును దాటేసిన వైనం!

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్
- కేబినెట్లో సిద్ధరామయ్య తనయుడికి చోటు

2లో



## సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ



- తెలంగాణలో పెట్టుబడులు, వాణిజ్యంపై ప్రధానంగా చర్చలు
- ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో సహకారానికి అంగీకారం
- పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్ హామీ 2లో



## ఇరాన్ యుద్ధం అబుదాబి కీలక నిర్ణయం

ప్రవాస భారతీయులకు ఊరట!

- అద్దెల పెంపుపై అబుదాబి నిషేధం
- యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్ణయం
- ఏటా 5 శాతం పెంచుకోవడంపై తాత్కాలిక నిషేధం
- అక్కడి భారతీయుల ఖర్చుల్లో అద్దె భాగమే ఎక్కువ
- రియల్ ఎస్టేట్ మార్కెట్లోనూ స్థిరత్వం

2లో



## కోటి మందితో యోగాంధ్ర-2026

2లో

### సీఎం చంద్రబాబు ప్రకటన

- జూన్ 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' థీమ్‌తో యోగాంధ్ర 2026 కార్యక్రమం
- పర్యాటక కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక యోగా ప్రదర్శనలు
- యోగాంధ్ర కోసం రూ.10 కోట్ల బడ్జెట్, ప్రత్యేక పోర్టల్ ప్రారంభం
- జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

# మా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వండి

హైదరాబాద్: పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా తెలంగాణ యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జర్మనీలోని తురింగియా రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) మారియో వొయిక్ట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ భేటీలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం.. తురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ''జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం మా స్కిల్స్ వర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం అందించాలి. తెలంగాణ యువతకు జర్మన్ భాషా పరిజ్ఞానం నేర్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి'' అని కోరారు. మారియో వొయిక్ట్ స్పందిస్తూ.. తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలోని సెమీ కండక్టర్ కంపెనీల బృందాన్ని తెలంగాణకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడి అవకాశాలను పరిశీలించి పెట్టుబడులపై చర్చలు జరుపుతామన్నారు. ఈ ప్రతిపాదనను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వాగతించారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు.

*** తెలంగాణ, జర్మనీల మధ్య ప్రత్యేక సమన్వయ బృందం**

జర్మనీ, తెలంగాణల మధ్య బలమైన భాగస్వామ్యంతో గొప్ప ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాల కోసం తెలంగాణ, జర్మనీల మధ్య ప్రత్యేక సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జర్మనీలోని తురింగియా రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం సచివాలయంలో మంత్రి వివేక్‌తో సమావేశమైంది. ఈ బృందంలో తురింగియా రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) మారియో వొయిక్ట్, కార్మికశాఖ మంత్రి కేథరినా షెంక్, కార్యదర్శులు సుకర్ట్, డాక్టర్ టెయిచర్ట్, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం..
# 21 మంది సజీవ దహనం

ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 21 మంది సజీవ దహనమయ్యారు. అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి. 10 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 40 మందిని కాపాడారు. మాలవీయనగర్‌లోని లెమన్ గ్రీన్ రెస్టారెంట్‌లో ఉదయం 9 గంటల సమయంలో మంటలు చెలరేగుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు షార్ట్ సర్క్యూటే కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా నిర్ధారించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స కోసం రూ.50 వేలు అందజేస్తామన్నారు.

## మోదీ ప్రస్థానం.. నెహ్రూ రికార్డును దాటేసిన వైనం!

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో అరుదైన మైలురాయిని అందుకోనున్నారు. దేశంలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానిగా జూన్ 10న ఆయన సరికొత్త రికార్డు సృష్టించనున్నారు. స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న దశాబ్దాల నాటి రికార్డును మోదీ అధిగమించనున్నారు. 2014 మే 26న తొలిసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన మోదీ.. జూన్ 10 నాటికి వరుసగా 4,399 రోజుల పాలనను పూర్తి చేసుకోనున్నారు. దేశంలో మొదటి సాధారణ ఎన్నికల తర్వాత 1952 మే 13న నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1964 మే 27న మరణించే వరకు వరుసగా 4,398 రోజుల పాటు ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును మోదీ దాటనున్నారు. అంతకుముందు 2025 జులై 25న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేరిట ఉన్న 4,077 రోజుల నిరంతరాయ పాలన రికార్డును మోదీ దాటేశారు. నెహ్రూ కాలంతో పోలిస్తే ప్రస్తుతం దేశ జనాభా, ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. తొలి సాధారణ ఎన్నికల సమయంలో దేశ జనాభా 34 కోట్లుగా ఉండగా ఓటర్లు 17 కోట్లు మాత్రమే. మోదీ ప్రధాని అయ్యే నాటికి జనాభా 131 కోట్లకు చేరి ప్రస్తుతం 146 కోట్లు దాటింది. అలాగే 1952 ఎన్నికల్లో కేవలం 53 పార్టీలు పోటీ చేయగా.. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి పోటీ చేసిన పార్టీల సంఖ్య ఏకంగా 744కు చేరింది. నెహ్రూ తర్వాత వరుసగా మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఏకైక ప్రధానిగా మోదీ నిలిచారు. కాంగ్రెసేతర ప్రధానిగా వరుసగా రెండుసార్లు పూర్తి మెజారిటీ సాధించిన రికార్డు కూడా ఆయనదే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా కలిపి అత్యధిక కాలం (8,930 రోజులకు పైగా) అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా ఇప్పటికే మోదీ రికార్డు సృష్టించారు.

# కాంగ్రెస్ పాలన డిజాస్టర్

హైదరాబాద్: ''తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణ.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో నడుస్తోంది. పాలన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారు. ఈ ప్రభుత్వ నినాదమే రైజింగ్.. పాలన మాత్రం డిజాస్టర్. దశాబ్దాల తరబడి తెలంగాణకు మొదటి శత్రువు కాంగ్రెస్సే. తెలంగాణవాదులపై తుపాకులు ఎక్కుపెట్టి చంపింది.. వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలిగొన్నది.. చివరకు తెలంగాణ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసింది కూడా ఆ పార్టీనే'' అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్ సినిమా 'ఓజీ'ని ప్రస్తావిస్తూ.. 'తెలంగాణ ఓజీ.. కేసీఆర్. రాష్ట్రాన్ని రక్షణ కవచంలా ఆయన కాపాడుకుంటారు. ఎప్పుడు రావాలో ఆయనకు బాగా తెలుసు' అని తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కచ్చితంగా మోటార్లకు మీటర్లు పెడతారు. ''రైతన్నలకు ఉచిత విద్యుత్ అందించడానికి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర వ్యతిరేకి. రైతు డిస్కం పేరిట కుట్రలు చేస్తున్నారు. మోటార్లకు కాకుండా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడతా అంటున్నారు. ముమ్మందు కచ్చితంగా మోటార్లకూ మీటర్లు పెడతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకే 72 శాతం కాంట్రాక్టులు ఇవ్వాలని.. ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదని.. చట్టం తీసుకురండి. మేం మద్దతిస్తాం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం హాస్యాస్పదమే. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. మహారాష్ట్ర సీఎం ఇంటి ముందు ఆమరణ నిరాహారదీక్ష చేయాలి. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కడితేనే ఎన్నికలకు పోతామని గతంలో మంత్రి పొంగులేటి చేసిన ప్రకటనకు కట్టుబడి ఉండాలి. తెలంగాణలో మోదీ.. రేవంత్‌రెడ్డిల జోడీ ప్రభుత్వం నడుస్తోంది. మరో 1520 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా.. అడ్రస్ గల్లంతు చేసేది రేవంత్‌రెడ్డే. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో ఆయన్ను ఓడిస్తాం. 90కి పైగా సీట్లతో మళ్లీ అధికారంలోకి వచ్చేది గులాబీ జెండానే.

## కోటి మందితో యోగాంధ్ర-2026.. సీఎం చంద్రబాబు ప్రకటన




రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది భాగస్వామ్యంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగాంధ్ర 2026' పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జూన్ 21న జరిగే ఈ కార్యక్రమ నిర్వహణ, లక్ష్యాలపై ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా అని, దానిని ప్రజా ఉద్యమంగా మార్చి ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ఏడాది 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించడం) థీమ్‌తో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. "యోగా కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా మార్చుకోవాలి. ఈ లక్ష్యంతో జూన్ నెలను 'యోగా నెల'గా ప్రకటిస్తున్నాం. జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయి" అని వివరించారు. ప్రధాన కార్యక్రమం అమరావతిలో కృష్ణానది పశ్చిమ బైపాస్ వంతెనపై 25 వేల మందితో నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మందితో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి 56 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించి 'యోగా టూరిజం'ను ప్రోత్సహిస్తామన్నారు. యోగాంధ్ర 2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించామని, స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను, 2.50 లక్షల మంది ట్రైనర్లను తయారు చేయడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సలహాలు, సేవలు తీసుకుంటున్నామని, ఆయన రూపొందించిన 168కి పైగా వీడియోలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. 81424 04888 వాట్సాప్ నంబర్‌కు 'Hi' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా yogandhra.ap.gov.in పోర్టల్‌ను ప్రారంభించామని, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్, బ్రహ్మకుమారీస్ వంటి సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటున్నట్లు సీఎం వెల్లడించారు. గతేడాది యోగాంధ్ర కార్యక్రమానికి 2.44 కోట్ల మంది నమోదు చేసుకున్న స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, యోగాను 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌తో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ భేటీ

తెలంగాణ, దక్షిణాఫ్రికా మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగుపడింది. బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో దక్షిణాఫ్రికా డిప్యూటీ ప్రెసిడెంట్ షిపోకోసా పౌలస్ మషాటిలే బృందం సమావేశమైంది. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఈ భేటీలో ఇరుపక్షాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలపై ప్రధానంగా చర్చించారు. సమాచార సాంకేతికత (ఐటీ), ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం వంటి కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే దక్షిణాఫ్రికా కంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) హైదరాబాద్ కేంద్రంగా మారిందని, ప్రపంచస్థాయి వైద్య సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దక్షిణాఫ్రికా ప్రతినిధి బృందాన్ని సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ కూడా పాల్గొన్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య చారిత్రక బంధం ఉందని డిప్యూటీ ప్రెసిడెంట్ మషాటిలే గుర్తుచేశారు. ఆఫ్రికన్ కాంటినెంటల్ ఫ్రీ ట్రేడ్ ఏరియా ద్వారా తెలంగాణ కంపెనీలకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, ముఖ్యంగా ఫార్మా రంగంలో స్థానికంగా ఉత్పత్తి భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం..

కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లోని గ్లాస్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆయనతో ప్రమాణం చేయించారు. డీకే శివకుమార్ రాజ్యాంగం చేతపట్టుకుని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అజారుద్దీన్, మల్లు భట్టివిక్రమార్క తదితరులు హాజరయ్యారు. డీకే శివకుమార్ కేబినెట్‌లో మాజీ సీఎం సిద్ధరామయ్య తనయుడు యతీంద్రకు చోటు దక్కింది. పరమేశ్వర ఏకైక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కర్ణాటక కొత్త మంత్రివర్గంలో 12 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారని డీకే శివకుమార్ వెల్లడించారు. పార్టీలో అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని ఆమె సూచించినట్లు తెలిపారు. తన నాయకత్వంపై సోనియా గాంధీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు డీకే శివకుమార్ విలేకరులతో మాట్లాడుతూ, "సోనియా గాంధీ నాతో ఫోన్‌లో మాట్లాడారు. మొదటి నుంచి నాపై ఆమెకు చాలా నమ్మకం ఉంది. నన్ను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది సోనియానే. అందరినీ కలుపుకుని పనిచేయాలని ఆమె సూచించారు. ఆమె నమ్మకాన్ని నిలబెడతానని, అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని నేను హామీ ఇచ్చాను" అని వివరించారు.

# ఇరాన్ యుద్ధం: అబుదాబి కీలక నిర్ణయం..
## ప్రవాస భారతీయులకు ఊరట!

ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అబుదాబి ప్రభుత్వం అక్కడి నివాసితులకు ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. ఇళ్లు, దుకాణాలు, పారిశ్రామిక భవనాల అద్దెలను ప్రస్తుతానికి పెంచొద్దని ఆదేశాలు జారీ చేసింది. 'అబుదాబి రియల్ ఎస్టేట్ సెంటర్ (ఏడీఆర్‌ఈసీ) తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని అధికారికంగా ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం ప్రస్తుతం అద్దెకు ఉంటున్న వారి కాంట్రాక్టులను పునరుద్ధరించుకునే సమయంలో అద్దెను అస్సలు పెంచకూడదు. ఒకవేళ పాత వాళ్లు ఖాళీ చేసి వెళ్లినా ఆ స్థానంలోకి వచ్చే కొత్త వాళ్లకు కూడా పాత అద్దెనే వర్తింపజేయాలి. గతంలో ఏడాదికి గరిష్ఠంగా ఐదు శాతం వరకు పెంచుకునేందుకు యజమానులకు ఉన్న అవకాశాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా రద్దు చేసింది. 'యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్'లో నివసించే ప్రవాస భారతీయులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటను ఇచ్చింది. అక్కడ నివసించే విదేశీయుల్లో భారతీయుల సంఖ్యే ఎక్కువ. ప్రతినెలా వచ్చే జీతంలో అద్దెకే పెద్ద మొత్తంలో ఖర్చవుతుంది. ఇప్పుడు అద్దెలు పెరగవు కాబట్టి భారతీయులకు సొమ్ము మిగులుతుంది. చిన్న వ్యాపారులు కూడా తమ ఖర్చులను ముందే ప్లాన్ చేసుకునే అవకాశం దక్కింది. అబుదాబిలో రియల్ ఎస్టేట్ రంగానికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ సమయంలో అద్దెలను నియంత్రించడం వల్ల మార్కెట్లో స్థిరత్వం వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అద్దెలు విపరీతంగా పెరిగిపోకుండా చూడటంతో పాటు ఇళ్లు మారే ఇబ్బందుల నుంచి ప్రవాస కుటుంబాలకు ఇది రక్షణ కల్పిస్తుంది. ప్రపంచ దేశాల నుంచి వచ్చే ప్రతిభావంతులకు అబుదాబి ఓ సురక్షితమైన వేదికగా మారడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. యుద్ధం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం ప్రభుత్వం వరుసగా తీసుకుంటున్న సహాయక చర్యల్లో ఈ అద్దెల నియంత్రణ కూడా ఓ భాగం. గతంలో విమాన సర్వీసులు రద్దు కావడం వల్ల విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు హోటళ్లలో వసతి కల్పించి, ఆ ఖర్చులను ప్రభుత్వమే భరించింది. ఈ అద్దెల నియంత్రణ ఎంతకాలం అమల్లో ఉంటుందనే విషయాన్ని అధికారులు ఇంకా వెల్లడించలేదు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో కనీసం ఒక మొక్క నాటాలని హరిత మిత్ర అవార్డు గ్రహీత,తెలంగాణ రాష్ట్ర వాల్టా అథారిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దైద వెంకన్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడంతో పాటు రాబోయే భావి తరాలకు పచ్చని, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. తాను గత 17 సంవత్సరాలుగా 17 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నానని తెలిపారు. అలాగే "అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం" అనే లక్ష్యంతో ఇప్పటివరకు 20 వేలకుపైగా మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు.ఈ స్ఫూర్తితో ఈ ఏడాది జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈసారి ఒకే రోజు అత్యధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛంద సంస్థలు. యువత.విద్యార్థులు ఈ మహోత్తర కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమనికి ఇల్లందుకు చెందిన ప్రకృతి ప్రేమికుడు దాట్ల వెంకటేశ్వర్లు 60 మొక్కలు ఇచ్చారని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లబ్ధి దారులకు పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూడవ వార్డుకు చెందిన పెద్ద గోని సంధ్య,చింత అనిత లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వ తాలు,మూడవ వార్డు కౌన్సిలర్ బూడి ది జ్యోతి గోపి, టీఆర్ఎస్ పట్టణ అధ్య క్షులు తాళ్ల సురేష్ రెడ్డి, టీఆర్ఎస్ పట్ట ణ నాయకులు ఉల్లింగల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజా స్ఫూర్తి, (కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా): నీటి పారుదల కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం, పంచాయతీ రాజ్ భవనాల శాఖ సబ్ డివిజన్ కార్యాలయాలను బుధవారం జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఒక్కరూ విధిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సాగునీరు అందించేందుకు చెరువులు, కాలువల మరమ్మత్తులను త్వరితగతిన చేపట్టాలన్నారు. ముఖ్యంగా కాలువలలో పూడికతీత పనులను వేగంగా పూర్తి చేయడం ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందుతుందని, అలాగే కాలువల తూముల మరమ్మత్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. దీంతో పాటు కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): చిట్యాల మండలం జూకల్ గ్రామంలో వడదెబ్బ కారణంగా మృతి చెందిన మాశావెన రాజయ్య కుటుంబ సభ్యులను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడదెబ్బతో మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం తరపున అందుబాటులో ఉన్న అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత


* టీఎస్పీసీబీ ఈఈ కుమార్




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధితో పాటు పర్యావరణ కాలుష్యం కూడా వేగంగా పెరుగుతోందని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మెదక్ పర్యావరణ ఇంజనీర్ (ఈఈ) కుమార్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), మెదక్ ఎకో క్లబ్ , తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. "నా వల్ల కాలుష్యం జరుగుతుందా? నేను కాలుష్యాన్ని ఆపగలనా?" అనే నిర్లక్ష్య భావనను విడిచిపెట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థులు తమ విద్యతో పాటు పర్యావరణ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, పర్యావరణ హిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కాలుష్యానికి కారణమయ్యే వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సదస్సు అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం , పర్యావరణ నినాదాల పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్కేసి మెంటార్ అంజయ్య, అధ్యాపకులు స్వాతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలకు సరిపడా పరిమాణంలో తాగునీరు అందించాలి

* బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి



జీడిమెట్ల. ప్రజా స్ఫూర్తి : ప్రజలకు సరిపడా పరిమాణంలో తాగునీరు అందించి, పెండింగ్‌లో ఉన్న యూజీడీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి అన్నారు. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని కుత్బుల్లాపూర్ డివిజన్, పేట్ బషీరాబాద్ డివిజన్, పద్మానగర్ డివిజన్ (జీడిమెట్ల డివిజన్) ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సరఫరా, పెండింగ్ యూజీడీ పనులు, డ్రైనేజీ నిర్వహణ సమస్యలపై వాటర్ వర్క్స్ డి.జి.ఎం. ప్రసాద్ బాబు ను బుధవారం ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సరిపడా పరిమాణంలో, సమయానికి మంచి నీటి సరఫరా అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న యూజీడీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. యూజీడీ, డ్రైనేజీ లైన్లను క్రమం తప్పకుండా శుభ్రపరచి నిర్వహించాలని కోరారు, జీడిమెట్ల సర్కిల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి, సాయిబాబా, గంగాధర్, ప్రవీణ్ గౌడ్, పాపయ్య దొర, రామన్, బాలరాజ్, మహేష్, శ్రవణ్ బోస్, శ్రవణ్, అంజయ్య, జ్ఞానేశ్వర్, కృపాల్ యాదవ్, ప్రభు, రమేష్, నిఖిల్, రాజు, కైలాసం, నరేందర్ రెడ్డి, రాజేష్, శివ, వెంకట రాజు, నోముల శ్రీనివాస్, సతీష్, రన్వీత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనకుంటే ఆత్మహత్యే శరణ్యం

* కలెక్టరేట్ ఎదుట ధాన్యం రాశులతో రాస్తారోకో



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయను కుంటే ఆత్మహత్యే శరణ్యం అని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుల మందు డబ్బాతో రోడ్డెక్కారు. ధాన్యం రాశులతో కలెక్ట రేట్ ఎదుట జాతీయ రహదారి పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. హవేలిఘనాపూర్ మండలం బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లి, వాడి, కప్రాయిపల్లి, నాగారం తదితర ప్రాంతాల్లో రెండు నెలలుగా ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందని రైతులు తెలిపారు.తరుగు పేరిట సంచికి 43, 44 పెడుతున్నా రూ.15 నిర్వాహకులకు ఇస్తున్నా లారీలు సకాలంలో రావడం లేదని ఆరోపించారు. ధాన్యం కళ్ళల్లోనే రోజుల తరబడిగా ఉంటుందని, కొనుగోళ్లు సజావుగా జరుగడం లేదని వాపోయారు.వర్షాలు కురిస్తే చేసిన కష్టం నీటిపాలై నష్టపోయే అవకాశం ఉందన్నారు.కొనుగోళ్లు చేయకుంటే చేసిన అప్పులు ఎట్లా తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. గతంలోనూ వర్షాలతో జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించిన పరిస్థితులు లేవని చెప్పారు.కొనుగోళ్లు వేగవంతం చేయకుంటే పురుగుల మందు తాగి సచ్చే పరిస్థితి ఉందన్నారు. రైతుల రాస్తారోకో విషయం తెలుసుకున్న మెదక్, హవేలిఘనాపూర్ ఎమ్మార్వోలు లక్ష్మణ్ బాబు, సింధు రేణుక, పట్టణ సీఐ మహేష్, సివిల్ సప్లై డిఎం జగదీష్ వచ్చినా పరిస్తితి అదుపులోకి రాకపోవడంతో అదనపు కలెక్టర్ నగేష్ ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడి త్వరితగతిన కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చారు.ఇదే క్రమంలో బూరుగుపల్లికి చెందిన రైతు ఏసు పురుగుల మందు తాగేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అప్రమత్తమై పురుగు మందు డబ్బాను లాక్కున్నారు. ఈ సమయంలో కాస్త ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు జోక్యం చేసుకుని రైతులను చెదరగొట్టి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూశారు.

# గ్రామ,వార్డుల సభలను సమర్థవంతంగా నిర్వహించాలి

* జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో గ్రామ, వార్డు సభలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుండి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలోని వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియదున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా, విద్యుత్, విద్య, ప్రణాళిక, తదితర శాఖల అధికారులతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు,ఎంఈవోలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యం పై అవగాహన పత్రిక ఆవిష్కరణ

జనగామ, ప్రజాస్ఫూర్తి : 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక లో భాగం గా, జూన్ 5వ తేదీన జరగనున్న ప్రపం చ పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని జిల్లా కలెక్టరేట్ లో మంగళ వారం ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన పై అవగాహన కల్పించే గోడ పత్రిక ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల ని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్య నియంత్రణకు తోడ్ప డాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ , సహకార, గ్రామీణాభివృద్ధి శాఖల, కా లుష్య నియంత్రణ మండలి అధికారు లు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు అధికారులు తెలిపారు.

# పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన

* కూసుమంచి వ్యవసాయ అధికారి వాణి




కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట , జీళ్లచెరువు , కేశవాపురం గ్రామాలలో పంట అవశేషాలు తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలను ప్రచార వాహనం లో ఎల్ ఈ డి తెర పై వీడియోలను ప్రదర్శిస్తూ మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టి పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్థాలు , నానో ఎరువుల వినియోగం,నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు . అనంతరం రైతులతో పంట అవశేషాలు ఇకపై తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్,సౌమ్య మరియు ఆ యా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు, ఆన్ లోడింగ్ ప్రక్రియ ను వేగవంతం చేయాలి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి : ధాన్యం కొనుగోలు, ఆన్ లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలోని వాసవి రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైస్ మిల్లులో ధాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన జయరాణి ఉన్నత పాఠశాల విద్యార్థిని



ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండల కేంద్రంలోని జయరాణి ఉన్నత పాఠశాల కు చెందిన కండ్లే హర్షిత అనే విద్యార్థిని ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాముల మధు తెలిపారు. ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన కండ్లే హర్షిత ను ప్రిన్సిపాల్ మధు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దడానికి మా పాఠశాల కృషి చేస్తుందని అన్నారు.

## పీహెచ్‌సీ పరిధిలో ఇమ్యునైజేషన్ పరిశీలన



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు జిల్లా చైల్డ్ ఆరోగ్య, ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రతాప్ బుధవారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, సింగభూపాలెం, పాత అంజనాపురం, సర్వారం ఆరోగ్య ఉప కేంద్రాలలో నిర్వహిస్తున్న సాధారణ ఇమ్యునైజేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టీకాకరణ సేవల అమలు, లబ్ధిదారుల హాజరు, వ్యాక్సిన్ నిల్వలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. గర్భిణీలు, చిన్నారులకు నిర్దేశిత సమయానికి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే త్వరలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ క్రిమి నివారణ దినోత్సవం, ఎంఆర్ ఎలిమినేషన్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై వైద్య సిబ్బందికి ప్రత్యేక సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళిక, లబ్ధిదారుల గుర్తింపు, ప్రజల్లో అవగాహన కల్పన మరియు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగభూషణం పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

* సింగారపు రమేష్.



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభ ను 16వ తేదీన లింగాల ఘణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తు న్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ తెలిపారు. మహాసభ కు వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేద లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చే యాలని ఆయన పిలుపునిచ్చారు.బుధవారం ప్రజా సంఘాల కార్యాలయం లో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవి ష్కరించిన అనంతరం ఆయన మాట్లా డుతూ,అట్టడుగు వర్గాల ప్రజల హక్కు ల కోసం 1934లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సం ఘాన్ని స్థాపించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల లో వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం, మహిళలకు రూ.2,500, ఇందిరమ్మ గృహాలు, పెన్షన్ పెంపు వంటి హామీలు ఇంకా పూర్తిస్థాయి లో అమలు కాలేదని విమర్శించారు.అలా గే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టా న్ని బలహీనపరిచే చర్యలు చేపట్టడం తో గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశా లు తగ్గి, వలసలు పెరిగే పరిస్థితి ఏర్ప డిందన్నారు..ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్, నాయకులు పోత్కునూరి ఉపేందర్, సోమ సత్యం, గోసంగి శంక రయ్య, రెడ్డి రాజుల నారాయణ, పోలో జి కిష్టయ్య, ఇందె ఎల్లయ్య, తాడం రా ములు తదితరులు పాల్గొన్నారు.

## ఆ కమ్యూనిజం ఎక్కడికి పోయింది పవన్?

: కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పవన్ కల్యాణ్ అపరిచితుడిగా వ్యవహరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. మంగళవారం నిర్వహించిన పవన్ మీడియా సమావేశంపై ఆయన స్పందించారు. పవన్ అమాయకంగా మాట్లాడుతున్నారనే బాధ కలుగుతుందని చెప్పారు. ‘‘నేను, మా నాన్న కమ్యూనిస్టులమని పదేపదే చెప్పావు.. మరి ఆ కమ్యూనిజం ఎక్కడికి పోయింది పవన్?సనాతన ధర్మాన్ని ఎవరు అవమానించారు? ప్రపంచ కార్మికులారా విడిపోండి అని మేము పిలుపునిచ్చామా? మమ్మల్ని ఎందుకు లాగారు?కమ్యూనిజం చచ్చిపోయిందని ఎవరు చెప్పారు? జనసేన కనుమరుగు అవుతుందేమో గానీ, కమ్యూనిజం చచ్చిపోదు. ఏపీ, తెలంగాణ రాద్ధాంతం మీ రాజకీయ ప్రయోజనాల కోసమా? వేరేవారి కోసమా?చెప్పాలి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే వచ్చి సవాల్ విసరడం అంటే ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టడమే’’అని కూనంనేని అన్నారు.

# గ్రామ, వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

* కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 4, 6, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలను పక్కా యాక్షన్ ప్లాన్‌తో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించా రు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా,మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేక అధి కారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాని నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ, పంటల మార్పిడి, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల పై గ్రామ, వార్డ్ సభల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టి లో ఉంచుకుని డ్రైనేజీల నిర్వహణ, దోమలు, సీజనల్ వ్యాధుల నివారణ, శానిటేషన్ చర్యలు,సురక్షిత తాగునీటి వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల మార్పిడి, పప్పు దినుసులు, నూనె పంటల సాగు, ఎరు వుల వినియోగం పై రైతులకు మార్గనిర్దే శం చేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కూడా సభల్లో



ప్రజలకు వివరించాల న్నారు. గ్రామ, వార్డ్ సభల్లో ప్రజాప్రతిని ధులు, మహిళా సంఘాలు,యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్ట ర్ బెన్ షా లోమ్, జడ్పీ సీఈఓ రంగా రావు,ఆర్డీఓలు గోపిరామ్,కిరణ్ ప్రకాష్, ఏసీపీ భీమ్ శర్మ, వివిధ శాఖల అధికా రులు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వానకొండ గుట్ట మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని దేవరుప్పుల మండలం లో ఉన్న వాన కొండ గుట్ట ప్రాంతంలో మైనింగ్ అను మతులను రద్దు చేసి, సమగ్ర ప్రజాభి ప్రాయ సర్వే నిర్వహించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లకావ త్ ధన్వంతి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యం లో వినతిపత్రాన్ని సంబంధిత మండ లం లోని గ్రామాల సర్పంచులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు బుధ వారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ వానకొండ గుట్ట పై మైనింగ్ అనుమతులు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మంజూరయ్యాయన్నారు. గిరిజనులు, తండాలు, పరిసర గ్రామాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ క్షేత్రంగా ప్రాధా న్యం కలిగి ఉందన్నారు.గుట్ట పై మైనిం గ్ కార్యకలాపాలు చేపడితే ప్రజల వి శ్వాసాలు, సంప్రదాయాలకు మరియు పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవ కాశం ఉందన్నారు. వినతిపత్రాన్ని స్వీక రించిన కలెక్టర్ సానుకూలంగా స్పందిం చి సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. కార్యక్ర మం లో పడమటి తండా (డి) సర్పంచ్ జాటోత్ నవీన్ నాయక్, ధర్మపురం సర్పంచ్ దౌపాటి అశ్విని రవి, లక్ష్మణ్ తండా సర్పంచ్ బానోత్ సుధాకర్ నాయక్, చిప్పలబండ తండా సర్పంచ్ సుజాతయాకన్న, నల్లకుంట తండా సర్పంచ్ మహేందర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, ఎస్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డు లో సమస్యల పై మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



జనగామ,ప్రజాస్ఫూర్తి : మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిలుముల రాజశేఖర్ బుధవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన నిర్వహించారు. మూడో వార్డులోని బాలాజీ నగర్, పెట్రోల్ బంక్ పరిసరా లు, సుధా లాడ్జ్ ప్రాంతం, సూర్యాపేట మెయిన్ రోడ్, రాజమౌళి హాస్పిటల్ వెనుక ప్రాంతాలతో పాటు ఇతర కాలనీలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ బూడిది జ్యోతి గోపి వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసు కెళ్లారు. రోడ్ల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వర్షాకాలంలో వరద ముంపు సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని వివరించారు. కార్మి కులు, రైతులు అధికంగా నివసిస్తున్న ప్పటికీ మున్సిపల్ సేవలు ఆశించిన స్థాయిలో అందడం లేదని తెలిపారు. పర్యటనలో మున్సిపల్ ఇన్ చార్జి శానిటేషన్ ఎస్.ఐ గొర్రె కుమార్, ప్రజలు బూడిది గోపి, గుండు శశిరేఖ, వార్డు జవాన్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## కన్నవారి కడుపుకోత తీర్చలేనిది రాహుల్ మృతి

* అంతిమయాత్రలో పాల్గొని అశ్రునివాళులు అర్పించిన సమ్మయ్య గౌడ్..



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువకుడు నూకల రాహుల్ ముదిరాజ్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర విషాదకరమని సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బతుకు తెరువు నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి భువనగిరిలో నివసిస్తూ ఉద్యోగం చేస్తున్న రాహుల్, విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో లారీ ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిసిందన్నారు.ఈ ఘటనకు సంబంధించి అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి విచారణ జరిపి అసలు ఏం జరిగిందో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే ఉప్పరపల్లి గ్రామానికి చేరుకున్న సమ్మయ్య గౌడ్, రాహుల్ భౌతికకాయానికి పూలమాల వేసి అశ్రునివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని చివరి వీడ్కోలు పలికారు.ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి సీసీటీవీ ఫుటేజ్, లారీ డ్రైవర్ వివరాలు, ఇతర ఆధారాలను కోరినప్పటికీ వాటిని అందించలేదని కుటుంబ సభ్యులు వాపోతున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా వారి సహకారం కోరుతామని తెలిపారు.

## వరి కొయ్యలను కాల్చితే భారీ జరిమానా : ఏ.డి.ఏ కృష్ణ




ప్రజాస్ఫూర్తి , జన్నారం : వరి కొయ్యలను(పంట వ్యర్థాలు)ఇతర పంట అవశేషాలను కాల్చితే భారీ జరిమానాలు విధించబడునని మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణ హెచ్చరించారు. బుధవారం రోజున మండలంలోని చింతగూడ రైతు వేదికలో వరి కొయ్యలను కాల్చడం ద్వారా కలిగే దుష్ప్రభావాలపై ఏడిఏ కృష్ణ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను(పంట వ్యర్థాలు) మరియు ఇతర పంట అవశేషాలను కాల్చడం ద్వార నేలలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతాయని, అలాగే సేంద్రియ కార్బన్ శాతం నష్టపోయి నేల గట్టిగా మారి తద్వారా పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతదని తెలియజేశారు. పంట పొలాల్లో మంటలు పెట్టడం ద్వారా నేల కాలుష్యం మరియు వాతావరణ కాలుష్యము జరుగుతుందని అన్నారు. కావున పంట పొలాల్లో మంటలు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకొని 10 వేల నుండి 25 వేల వరకు భారీ జరిమానాలు విధించడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఎక్కడైనా మంటలు కనిపిస్తే వెంటనే అధికారులకు మరియు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, చింతగూడ ఏ.ఈ.ఓ లవన్ కృష్ణ రైతులు పాల్గొన్నారు.

## అపరిచితులు అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

* నేర నియంత్రణకు ప్రజలు అందరూ సహకరించాలి.
* సి.ఐ రమణ మూర్తి.



ప్రజాస్ఫూర్తి , జన్నారం : అపరిచితులు గానీ, అనుమానితులు గానీ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి తెలిపారు. రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో జన్నారం లక్షెట్టిపేట ఎస్సై లు ఉదయ్ కిరణ్,సురేష్ లతో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్డన్ సెర్చ్ లో భాగంగా గాంధీ నగర్ లోని ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని దాదాపు 50 ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సి.ఐ రమణ మూర్తి మాట్లాడుతూ నేరాల నియంత్రణ కు ప్రజలు సహకరించాలని కోరారు.గంజాయి, మత్తు లాంటి మాదకద్రవ్యాలకు,చెడు వ్యసనాలకు యువత బానిసలు కాకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, సరైన వాహనపత్రాలు దగ్గర ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్డన్ సెర్చ్ లో జన్నారం, దండెపెల్లి, లక్షెటిపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన జీవితంలో ఇంకా ప్రజాసేవలో ఉన్నత పదవులు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్వి మల్లేష్ గౌడ్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు తాడూరు పరమేష్, సతీష్, తొర్పునూరి మల్లేష్ గౌడ్, కానుగు శివ, బండ్ల శ్రీకాంత్, అమీర్, మున్నా, సంగిశెట్టి శివ, ఈశ్వర్, విజయ్, గంగాదేవి రమేష్, గంగాదేవి శివ, చీమకండ్ల కృష్ణయ్య, నరేంద్ర సాగర్, రమణగోని రఘు, పిల్లలమర్రి సాయి, గుండెబోయిన వెంకటేశం, కొయిలగూడెం వెంకటేశం, ముషీర్, ఒమేర్,



## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలి

* మండల విద్యాధికారి విజయ్ కుమార్.



ప్రజాస్ఫూర్తి , జన్నారం : పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలల బడిబాట కార్యక్రమం పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయకుమార్ మాట్లాడుతూ బడిఈడూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాల లో చేర్పించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు అన్ని ఈ ప్రభుత్వ అందజేస్తుందని, అవసరమైతే వ్యక్తిగతంగా కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మెంబర్ ముద్రకొల హారికా రవి తమ పిల్లల్ని ఎంపీపీ ఎస్ అక్కపల్లి కూడా పాఠశాలలో చేర్పించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, మరియు శెట్టి రాజశేఖర్ మరియు ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు మెంబర్లు పిల్లి మల్లయ్య, మోసిన్ ఖాన్, మర్రిపల్లి అంజయ్య, అంగన్వాడీ టీచర్లు బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారిని అభినందించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి ప్రజాప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొల్ల రామన్న, పంచాయతీ సెక్రెటరీ రాహుల్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో మట్టి కట్టను తొలగించాలని ఆర్డీఓ కు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చెరువులోకి నీరు వచ్చే దారిలో వేసిన మట్టికట్టను తొలగించాలని కోరుతూ దేవలమ్మ నాగారం పాలకవర్గం, గ్రామస్తులు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 379, 380లలో చెరువుకు సంబంధించిన భూమి ఆవరించి ఉంది. ఆ సర్వే నెంబర్లకు సంబంధించిన భూముల మీదుగానే చెరువులోకి నీరు వస్తుందని పేర్కొన్నారు. కొంతమంది భూ యజమానులు దాదాపు 20ఫీట్ల ఎత్తు వరకు మట్టిని కట్టగా పోసి వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో చెరువులోకి నీరు రాకుండా అడ్డుకోవడంతో పాటు చెరువులోని నీటి సామర్థ్యం సైతం తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా చెరువులో భూములు ఉన్న యజమానులు ఎత్తుగా మట్టి కట్టగా పోసుకుంటే చెరువు సైతం ఉండదని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని చెరువు భూమిలో పోసిన మట్టి కట్టను పూర్తిగా తొలగించాలని విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, బొమ్మ మైసయ్య, రాసాల జంగయ్య, దోనూరు కిరణ్ రెడ్డి, ఊదరి రమేష్, పాక రాము, సుంకరి శ్రీనివాస్, చీమకండ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలి

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితారాణ, అన్ని జిల్లాల కలెక్టర్ల, డిఈఓ లక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఇతర ఉన్నత విద్యాశాఖ అధికారులు అందరికీ సమీక్ష నిర్వహిస్తూ విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని ,కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ




పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగుచర్యలు గైకొనాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి,ఇంటర్మీడియట్ అధికారి మదర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలు ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కాలేజ్ తదితర విద్యా సంస్థలలో అడ్మిషన్ల శాతం పెంచాలని, జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు,

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పెరగాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో వివిధ కోర్సుల వారీగా అందుబాటులో ఉన్న సీట్లను పూర్తిస్థాయిలో భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు కొత్తగా ప్రవేశపెట్టిన కోర్సులను సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని, తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలుసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా సదుపాయాలు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ అంకిత్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో చేరేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు సైదులు, సతీష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 నుంచి అమల్లోకి

## సవరించిన భూముల మార్కెట్ విలువలు: పొంగులేటి

హైదరాబాద్: తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు జూన్ 5 నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. ‘‘భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్



రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపైసమీక్ష జరిపాం. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఫ్లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది. ఇప్పటికే అధిక ధర ఉన్నచోట పెంపు ప్రతిపాదనలు లేవు. హెచ్ఎండీఏ, క్యూర్, ఇతర ప్రాంతాలకు ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించాం. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్లు ఖరారు చేశాం. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించడంతోకొత్తధరల అవసరం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకతతో సవరణలు చేపట్టాం’’అని మంత్రి తెలిపారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి నా సహకారాన్ని అందిస్తా

* పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఆర్యవైశ్యుల కర్మకాండల భవనం ఏర్పాటు కు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవా సమితి కార్యాలయంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి నా సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని అదేవిధంగా మేనిఫెస్టోలో పేర్కొన్నవి అమలు చేస్తానని అన్నారు. ఆర్యవైశ్యుల్లో ఉన్న పేద విద్యార్థులకు అండగా ఉంటూ వారికి సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సుధాబ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, శ్రీ వాసవి సేవా సమితి అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారి లు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు,సోమా ప్రవీణ్ కుమార్ , గౌరవ సలహా దారులు గోపారపు రాజు , కుంచపర్తి రాజశేఖర్, తోనుకునూరి కృష్ణమూర్తి, కర్నాటి కృష్ణ, తప్సి అనిల్ కుమార్, బొల్లం సురేష్, గజ్జల రవీందర్, బచ్చు శ్రీనివాస్, శ్రీరంగం రాము, పోలా లక్ష్మీనారాయణ, సోమ ధనుంజయ్, కొండ అనిల్ కుమార్ ,గోరంట్ల శ్రీనివాస్, హనుమంతు, గుడిపాటి రమేష్, గుండా వెంకన్న,దేవరశెట్టి ఉమారాణి,మిట్టపల్లి రమేష్, బిక్కు మల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

దిల్లీ: కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. తెలంగాణ, ఒడిశా, బిహార్ రాష్ట్రాల్లో జాతీయ రహదారుల విస్తరణ, కొత్త రహదారుల నిర్మాణానికి ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో ఆర్మూర్‌జగిత్యాలమంచిర్యాల హైవే (ఎన్‌హెచ్ 63) విస్తరణకు ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో విస్తరణకు అంగీకారం చెప్పింది. జగిత్యాలకరీంనగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 563) విస్తరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బీవోటీ పద్ధతిలో విస్తరించనున్నట్లు చెప్పింది. రూ.7,597 కోట్లతో 190 కిలోమీటర్ల మేర రెండు జాతీయ రహదారులను 4 వరుసలుగా విస్తరించనున్నారు.

## తెలంగాణలో ఇన్ సర్వీస్ టీచర్లకు గుడ్‌న్యూస్

హైదరాబాద్: తెలంగాణలో సర్వీస్‌లో ఉన్న టీచర్లకు గుడ్‌న్యూస్! ఇకపై ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా రెండు సాధారణ టెట్‌లకు అదనంగా మరో రెండు ప్రత్యేక టెట్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక టెట్‌ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సూచించారు. గతేడాది సాధారణ టెట్ (TG TET 2025)లో భాగంగానే ఇన్‌సర్వీస్ టీచర్లకూ ఈ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఏడాదికి రెండుసార్లు ప్రత్యేక టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంపై టీఎస్




యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది. ప్రత్యేక టెట్ నిర్వహించాలని తమతో పాటు పలు సంఘాలు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో మాత్రం కొన్ని సంఘాల పేర్లు మాత్రమే పేర్కొనడం భావ్యం కాదని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు చావ రవి, ఎ వెంకట్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇవాళ, రేపు తెలంగాణలో వర్షాలు.. ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు

హైదరాబాద్: ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్,



కరీంనగర్ జిల్లాలతో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు, ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్ నగర్‌తో పాటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఆదాయానికి మించి ఆస్తుల కేసు.. భుజంగరావును అరెస్టు చేసిన ఏసీబీ

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావును ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఏసీబీ సోదాల్లో ఆయనకు సూర్యాపేటలో 27 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఐదు ఇంటి స్థలాలు, రెండు ఇళ్లు,



హైదరాబాద్‌లో కమర్షియల్ భవనం, కిలో బంగారు నగలు, బ్యాంకు ఖాతాలో రూ.3.83 లక్షలున్నట్లు తేలింది. సోదాల్లో రూ.5.92 కోట్ల విలువైన సొత్తును గుర్తించారు. 29 మద్యం సీసాలు కూడా లభించడంతో ఏసీబీ అధికారులు ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

## ప్రయాణికుల రద్దీ.. 132 వీక్లీ ప్రత్యేక రైళ్లు పొడిగింపు

ప్రయాణికుల రద్దీ నియంత్రణకు రైల్వేశాఖ (Indian Railways) అధికారులు చర్యలు చేపట్టారు. పలు కీలక రూట్లలో సేవలందిస్తున్న వీక్లీ ప్రత్యేక రైళ్ల సర్వీసులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, చర్లపల్లి, తిరుపతి, శ్రీకాకుళం, కొల్లం, సంత్రగచ్చి, జల్నా స్టేషన్ల మధ్య రాకపోకలు సాగించే ఈ ప్రత్యేక రైళ్ల సర్వీసులను జులై నుంచి సెప్టెంబర్ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు దక్షిణ కోస్తా రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు.

**రైళ్ల జాబితా ఇదే..**

| Sl. No. | Train No. | From - To | Day of run | Extension Period in 2026 | | No. of Services |
|---|---|---|---|---|---|---|
| | | | | From | To | |
| 1 | 07046 | Secunderabad – Naharlagun | Fri | 3rd July | 25th September | 13 |
| 2 | 07047 | Naharlagun – Secunderabad | Mon | 6th July | 28th September | 13 |
| 3 | 07221 | Charlapalli – Santragachi | Sat | 4th July | 26th September | 13 |
| 4 | 07222 | Santragachi – Charlapalli | Sun | 5th July | 27th September | 13 |
| 5 | 07193 | Hyderabad Deccan – Kollam | Sat | 4th July | 26th September | 13 |
| 6 | 07194 | Kollam – Hyderabad Deccan | Mon | 6th July | 28th September | 13 |
| 7 | 07425 | Secunderabad – Srikakulam Road | Sun | 5th July | 27th September | 13 |
| 8 | 07426 | Srikakulam Road – Secunderabad | Mon | 6th July | 28th September | 13 |
| 9 | 07814 | Jalna – Tirupati | Thu | 2nd July | 24th September | 14 |
| 10 | 07815 | Tirupati – Jalna | Fri | 3rd July | 25th September | 14 |

# రోడ్డుపై రూ.100 నోట్లు విసిరి.. పోలీసులపై కాల్పులు.. సినీ రేంజ్‌లో ఛేజింగ్

సోనిభద్ర (ఉత్తరప్రదేశ్), జూన్ 3: మెరుపు వేగంతో దూసుకెళ్లే కారు. దాని వెనకే పోలీసుల ఛేజింగ్. వారిని దారి మళ్లించేందుకు రూ.100 నోట్లు గాల్లోకి ఎగురవేసిన నిందితులు. ఈ మధ్యలో పోలీసులపై కాల్పులు. ఇదేదో సినిమా సన్నివేశం కాదు.. పోలీసులు డ్రగ్ స్మగ్లర్లను పట్టుకునేందుకు చేసిన ప్రయత్నంలో భాగంగా కనిపించిన దృశ్యాలు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సోనిభద్ర జిల్లాలో ఇటీవల అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడి హైవేపై పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. అటుగా వచ్చిన ఓ కారు సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా వేగంగా వెళ్లిపోయింది. దీంతో అధికారులు కారును పట్టుకునేందుకు ఛేజింగ్ ప్రారంభించారు. నిందితులు తమ వాహనంతో పోలీసుల కారును పదే పదే ఢీకొట్టడంతో అది ఆగిపోయింది. వెంటనే అక్కడే ఉన్న ప్రదీప్ కుమార్ అనే వ్యక్తి తన కారును పోలీసులకు ఇవ్వడంతో.. నిందితులను వెంబడించడం కొనసాగించారు. పోలీసుల దృష్టిని మళ్లించేందుకు నిందితులు తెలివిగా.. కారులోంచి రోడ్డు పైకి రూ.100 నోట్లను విసిరారు. చివరికి స్మగ్లర్ల వాహనాన్ని పోలీసులు చుట్టుముట్టారు. ఈ క్రమంలో నిందితులు



కాల్పులు జరపగా.. పోలీసులు ఎదురుకాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో లుధియానాకు చెందిన ప్రిన్స్‌కు గాయాలయ్యాయి. పోలీసులు అతడిని అరెస్టు చేశారు. మరొక నిందితుడు పరారవగా.. అతడి కోసం గాలిస్తున్నారు.

**నల్ల మందు.. గసగసాల పొట్టు..**

నిందితుల కారును తనిఖీ చేయగా అందులో ఉన్న 3 కిలోల నల్ల మందు, 225 కిలోల గసగసాల పొట్టుతో పాటు రూ.50,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన సరకు విలువ దాదాపు రూ.49 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. అనంతరం ఆ కారును సీజ్ చేశారు. నిందితుడిని విచారించగా ఝార్ఖండ్ నుంచి పంజాబ్‌కు డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు అంగీకరించాడు. గతంలోను పలుమార్లు డ్రగ్స్ రవాణా చేసినట్లు తెలిపాడు.


## దీదీకి షాక్.. ప్రతిపక్ష నేతగా టీఎంసీ రెబల్



కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా తనను స్పీకర్ నియమించారని టీఎంసీ రెబల్ ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ ప్రకటించారు. తమ తిరుగుబాటు శిబిరాన్ని పార్టీ శాసనసభా పక్షంగా గుర్తించాలని చేసిన అభ్యర్థనను స్పీకర్ అంగీకరించారని చెప్పారు. స్పీకర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన రితబ్రత.. తమ ముఖ్య సలహాదారుగా వ్యవహరించాలని మమతా బెనర్జీని కోరడం గమనార్హం. టీఎంసీ గుర్తుపై గెలిచిన 58 మందితోపాటు బయట రాష్ట్రంలో ఉన్న మరో ఇద్దరు ఎమ్మెల్యేలు తమకు మద్దతుగా ఉన్నారని చెప్పారు. వారి చేరికతో తమ బలం మరింత పెరుగుతుందన్నారు. ఇదిలా ఉంటే, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో రితబ్రత బెనర్జీతోపాటు పలువురిని తృణమూల్ కాంగ్రెస్ బహిష్కరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తిరుగుబాటు ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కలిసి పార్టీని సొంతం చేసుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు రాజ్యాంగ రక్షణ ఉండదు: సుప్రీంకోర్టు

ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. సమాజ



హితం, శాంతి భద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం విధించడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఈ తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. అటువంటి ఆటలు ఆడడానికి నైపుణ్యం అవసరమైనా... వాటిపై డబ్బులు పందేలు కాస్తే అది 'జూదం' కిందకే వస్తుందని పేర్కొంది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పుల పాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది.

## త్వరలో ప్రధాని మోదీ– ట్రంప్ భేటీ..?



న్యూఢిల్లీ, జూన్ 3 త్వరలో భారత ప్రధాని నరేంద్ర మోదీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ కానున్నట్లు తెలుస్తోంది. జీ 7 శిఖరాగ్ర సమావేశం నేపథ్యంలో ఫ్రాన్స్‌లో వీరు కలవనున్నట్లు సమాచారం. పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 15-17 వరకు ఫ్రాన్స్‌లోని ఎవియన్‌లేబైన్స్‌లో జీ7 శిఖరాగ్ర సమావేశం జరగనుంది. భాగస్వామ్య దేశంగా భారత్‌కు ఈ సమావేశానికి ఆహ్వానం అందింది. ప్రధాని మోదీ ఇందులో పాల్గొనున్నట్లు ఫ్రాన్స్ విదేశాంగశాఖ పేర్కొంది. ట్రంప్ కూడా ఈ సమ్మిట్‌కు హాజరవుతారని వైట్‌హౌస్ అధికారిని ఉటంకిస్తూ అమెరికా మీడియా తెలిపింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం చేయడం, కీలకమైన వ్యూహాత్మక రంగాల్లో సహకారం వంటి విషయాలు ముందుకు తీసుకెళ్లేందుకు వీరి భేటీ గొప్ప అవకాశమని విశ్లేషకులు పేర్కొన్నారు. మరోవైపు.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, చమురు సంక్షోభం, హర్మూజ్ జలసంధి దిగ్బంధనం నేపథ్యంలో వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా... చివరిగా 2025 ఫిబ్రవరిలో అమెరికా పర్యటన నేపథ్యంలో మోదీ ట్రంప్ భేటీ అయ్యారు.

## నాన్నకు నేను పెద్ద విమర్శకురాలిని: సీఎం డీకే కుమార్తె



తన తండ్రికి తాను అతిపెద్ద విమర్శకురాలినని కర్ణాటక కొత్త సీఎం డీకే శివకుమార్ పెద్ద కుమార్తె ఐశ్వర్య అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా తన తండ్రితో ఉన్న అనుబంధం గురించి చెబుతూ.. ''ప్రతి కుమార్తెకూ తన తండ్రితో గొప్ప అనుబంధమే ఉంటుంది. నాకూ అలాగే ఉంది. అయితే, నేను మా నాన్నకు అతిపెద్ద విమర్శకురాలిని. అదే సమయంలో ఆయనకు గొప్ప సపోర్టర్‌ని కూడా. ఒక కుమార్తెగా అది నా బాధ్యత అని భావిస్తా'' అని అన్నారు. కర్ణాటక ప్రజలకు ఎప్పటికీ రుణపడివుంటామని తెలిపారు. తన తండ్రి కోసం తాను ఎలాంటి సోషల్ మీడియా క్యాంపెయిన్ నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఆయన కుమార్తెగా గర్వపడుతున్నానని, ఆయన్నుంచి ఎంతో నేర్చుకున్నానని వివరించారు. నాయకత్వం అంటే ఎంతో బాధ్యతతో కూడుకున్నదని తరచూ చెబుతుండేవారని గుర్తు చేసుకున్న ఆమె.. ఇప్పుడు ప్రజల పట్ల ఆయన బాధ్యత అనేక రెట్లు పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కన్నడ ప్రజలకు సేవ మరింతగా చేయగలిగే శక్తిని తన తండ్రికి ప్రసాదించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## లక్ష డాలర్ల 'H1B'కి.. 2 లక్షల దరఖాస్తులు

వాషింగ్టన్, జూన్ 3: హెచ్ 1బీ వీసా ఫీజును అమెరికా భారీగా పెంచినప్పటికీ.. డిమాండ్ మాత్రం తగ్గలేదు. రెండు లక్షలకు పైగా దరఖాస్తుదారులు లక్ష డాలర్లు చెల్లించి ఈ వీసా తీసుకునేందుకు ముందుకువచ్చారని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి మార్క్‌వేన్ ముల్లిన్ తెలిపారు. 2026 ఆర్థిక సంవత్సరానికి ఈ దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ''ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్ 1బీ వీసా కోసం ఇప్పటివరకు 2.86 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఆ దరఖాస్తుదారుల్లో రెండు లక్షలమందికి పైగా లక్ష డాలర్లు చెల్లించారు. ఆ ఫీజు చెల్లించిన దరఖాస్తులు దాదాపు




15 రోజుల్లోనే ప్రాసెస్ అవుతాయి. ఇతరులవి మాత్రం ప్రాసెసింగ్ కోసం సుమారు 7.5 నెలల సమయం పడుతుంది'' అని ముల్లిన్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా ఫీజును భారీగా పెంచడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. హెచ్ 1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఆయన తీసుకున్న నిర్ణయం వల్ల.. అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాకు లక్ష డాలర్లు చెల్లించాలి. దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అది. ఆ దేశంలో ఇప్పటికే చదువుతున్న విదేశీ విద్యార్థులకు ఆ ఫీజు విషయంలో మినహాయింపు ఇచ్చింది. దేశం బయట నుంచి వచ్చే దరఖాస్తులకు మాత్రమే ఈ ఫీజు వర్తిస్తుందని అమెరికా ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.

### 90 ఏళ్ల అత్తగారిని ఎత్తుకొని..!

## ఓ గాయని 260కి.మీ యాత్ర

అత్తగారి చిరకాల కోరికను తీర్చేందుకు హరియాణాకు చెందిన జానపద గాయని కాజల్ చౌధరీ సాహస యాత్రకు ఉపక్రమించారు. నడవలేని స్థితిలో ఉన్న 90 ఏళ్ల అత్తగారిని బుట్టలో ఎత్తుకొని సుమారు 260 కి.మీ పాదయాత్రకు బయలు దేరారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. హరియాణా సింగర్ ప్రయత్నాన్ని ప్రతిఒక్కరూ ప్రశంసిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మథుర, వృందావన్ సహా సమీప




రాష్ట్రాల్లో కొన్ని పవిత్ర క్షేత్రాలను సందర్శిస్తూ 'బ్రిజ్ పరిక్రమ' యాత్ర చేస్తుంటారు. ఇది 84 కోస్ (ఒక్కో కోస్ మూడు కి.మీ) అంటే సుమారు 260 కి.మీ మేర ఉంటుంది. ఇందులో భాగంగా శ్రీకృష్ణుడి జన్మస్థలం మథుర మొదలు హరియాణా, రాజస్థాన్‌లలో ఆయన బాల్యం, యవ్వనంలో నడయాడిన పవిత్ర ప్రదేశాలను భక్తులు సందర్శిస్తుంటారు. సాధారణంగా ఈ ఆధ్యాత్మిక యాత్రను పూర్తి చేయడానికి సుమారు 40 రోజుల సమయం పడుతుంది.

## రష్యా చమురుపై అమెరికా మళ్లీ ఆంక్షలు..!

రష్యా చమురుపై అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలు చేసేందుకు ఇచ్చిన మినహాయింపులు ఎత్తివేయాలని భావిస్తుంది. ఈ క్రమంలోనే దానిపై మళ్లీ ఆంక్షలు విధించాలని యోచిస్తుంది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. సెనెట్ విదేశీ సంబంధాల కమిటీ ముందు రూబియో విచారణను ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో రష్యా చమురుపై ఇచ్చిన మినహాయింపులను పొడిగించే ఉద్దేశం ఉందా అని ఒక సెనెటర్ ప్రశ్నించారు. దీనికి రూబియో బదులిస్తూ.. చమురుపై ఇచ్చిన మినహాయింపులను వీలైనంత త్వరగా తొలగించాలని భావిస్తున్నట్లు తెలిపారు. 'త్వరగా దీనిని ముగించాలనుకుంటున్నాం. ఆ దేశ చమురుపై ఆంక్షలు విధించడమే అమెరికా ప్రధాన లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాను పెంచే ఉద్దేశంతో కాలపరిమితితో కూడిన మినహాయింపులు ఇచ్చాం' అని పేర్కొన్నారు. అయితే, ఆ సమయంలో ఉన్న పరిస్థితుల మేరకు ట్రెజరీశాఖ దీనిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో.. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు భగ్గుమన్నాయి. ఈక్రమంలో చమురు సరఫరాలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రష్యా ముడిచమురు పై మార్చిలో అమెరికా తొలుత




మినహాయింపులు ఇచ్చింది. ఆ తర్వాత దాన్నే రెండుసార్లు పొడిగించింది. ఆ గడువు ఈనెల 17తో ముగియనుంది.



## మీ వేడుకలకు ఇది వేదిక కాదు: ఆర్మీ సీరియస్

యువ కెప్టెన్ భరత్ భరద్వాజ్ నాసిక్‌లోని కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో మంగళవారం తన స్నేహితురాలికి రింగ్ తొడిగి ప్రపోజ్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ ప్రపోజల్‌కు అతడి స్నేహితురాలు యస్ చెప్పినా ఆర్మీ అధికారులు మాత్రం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఈ చర్యను ఆర్మీ నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తూ.. భరత్‌కు షోకాజ్ నోటీసులు పంపించే అవకాశం ఉన్నట్లు ఆర్మీ అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ఒక ముఖ్యమైన వృత్తిపరమైన మైలురాయిని సూచించే అధికారిక సైనిక కార్యక్రమం అని అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి ఆర్మీ కార్యక్రమాల్లో క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. అధికారిక కార్యక్రమాన్ని వ్యక్తిగత వేడుకలకు వాడుకోవడం డిఫెన్స్ టెక్నికల్ పబ్లిసిటీ రూల్స్ (DTPR)తో పాటు, సైనిక వేడుకల అంతర్గత ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. ఇందుకుగాను భరత్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## రాజ్యసభ సీటును కాంగ్రెస్ కు కేటాయించిన సీఎం విజయ్

- **తమిళనాడులో ఖాళీగా ఉన్న రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు కేటాయించిన టీవీకే**
- **కూటమి బంధాన్ని బలోపేతం చేసే దిశగా సీఎం విజయ్ నిర్ణయం**
- **అన్నాడీఎంకే నేత షణ్ముగం రాజీనామాతో ఖాళీ అయిన స్థానం**
- **కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రవీణ్ చక్రవర్తి పేరు ప్రముఖంగా ప్రచారం**
- **జూన్ 18న రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక**

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, తమ కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు రాజ్యసభ స్థానాన్ని కేటాయించింది. జూన్ 18న జరగనున్న ఉప ఎన్నికకు



సంబంధించి ఖాళీగా ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కాంగ్రెస్‌కు ఇస్తున్నట్లు టీవీకే అధినేత, ముఖ్యమంత్రి విజయ్ బుధవారం ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన అన్నాడీఎంకే నేత సి.వి. షణ్ముగం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయింది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచినా, సాధారణ మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది. దీంతో కాంగ్రెస్, వీసీకే వంటి మిత్రపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. డీఎంకేతో పొత్తును వీడి టీవీకేకు మద్దతు పలికిన కాంగ్రెస్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకే విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ డేటా అనలిటిక్స్ విభాగానికి ఛైర్మన్‌గా ఉన్న ప్రవీణ్ చక్రవర్తి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం సీఎం విజయ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ కావడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూర్చింది. టీవీకే, దాని మిత్రపక్షాల ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు లాంఛనప్రాయమే కానుంది. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ కేటాయింపుతో ప్రభుత్వ స్థిరత్వాన్ని కాపాడుకుంటూనే, కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎగువ సభలో ప్రాతినిధ్యం కల్పించినట్లవుతుంది.



హెయిర్ ఫాల్ అనేది చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. ఆహారంలో లోపం, హార్మోనల్ మార్పులు, ఒత్తిడి, జీవనశైలి సమస్యలు, జెనెటిక్ కారకాలతో జుట్టు రాలిపోతుంటుంది. ఈ సమస్యను తగ్గించడానికి హోమియోపతిలో మంచి చికిత్సలు ఉన్నాయని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు.

# జుట్టు రాలుతోందా... ఇలా చేస్తే ప్రయోజనం

జుట్టు రాలు సమస్యకు అందించే చికిత్సలో హోమియోపతి వైద్య విధానం ఒక వరం అని రుజువు అయ్యింది. హోమియోపతి మందులు సహజంగా రసాయనాలు,స్టెరాయిడ్లు లేకుండా తయారు చేస్తారు. హోమియోపతి వైద్యంలో జుట్టు రాలడానికి గల మూల కారణాన్ని గుర్తించి అందుకు తగిన పరిష్కారాన్ని అందిస్తారు. జుట్టు రాలడానికి గల కారణాన్ని బట్టి హెయిర్ కేర్ తీసుకుంటారు.

ఇప్పటికే ఉన్న లక్షణాలపై దృష్టి పెట్టడమే కాకుండా, రోగులకు సంబంధించిన పలు అంశాలను బట్టి జుట్టు రాలిపోవడానికి కారణాలు, వైద్య చరిత్రను విశ్లేషించి, మానసిక,శారీరక స్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు హోమియోపతి మందులను సూచిస్తారు.

ఈ మందులు జుట్టు మూలాలకు పోషణను అందిస్తాయి. అప్పుడు సమస్యకు సరైన పరిష్కారం అంది జుట్టు పెరుగుతుంది. హెయిర్ ఫాల్ అనేది కొందరిలో వయస్సు పరిమితి లేదు. కాగా హోమోయోపతిలో చాలా వరకు జట్టు రాలడం సమస్యలు తగ్గినట్లు చాలా మంది చెబుతున్నారు. ముఖ్యంగా వారు చెప్పే సూచనలను పాటించడం చేస్తే జుట్టు రాలడం తగ్గి చాలా వరకు ఊడిపోకుండా ఉంటుంది.




## మధుమేహం అదుపులో ఉంచాలంటే రెండు చిట్కాలు

మధుమేహం అదుపులో ఉండాలంటే జీవనశైలిలో మార్పులు తప్పనిసరిగా అవసరం. సరిగ్గా నియంత్రిస్తే దీనికి సంబంధించిన సమస్యల నుంచి సులువుగా బయట పడొచ్చు. ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులు చేసుకుంటే ఈజీగా రో ప
వ్యాధిగ్రస్తులందరూ రాత్రిపూట పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలున్నాయి. మీ బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంచేలా కొన్ని పనులు చేయాలి.

### శారీరక శ్రమ..

రాత్రి భోజనం చేసిన తర్వాత మంచం మీద పడుకోవడం మీ అలవాట్లలో ఒకటి అయితే, ఇది మీ ఉదయం పూట రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. కాబట్టి తిన్న తర్వాత కనీసం అరగంట లేదా ఒక గంట పాటు ఏదైనా శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఒక అరగంట పాటు నడిస్తే ఆరోగ్యానికి చాలా మంచిది.


### యోగా..

యోగా ప్రతి ఒక్కరికీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిక్ సమస్య ఉన్నవారు యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. రాత్రి భోజనం చేసిన తర్వాత కొంత సమయం పాటు వజ్రాసనం వంటి యోగాసనాలను అలవాటు చేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించడం సాధ్యమవుతుంది.

# ఏ వయసులో ఎన్ని గంటలు నిద్ర అవసరం?

శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఒక వ్యక్తికి తగినంత నిద్ర అవసరం. మంచి నిద్ర మిమ్మల్ని రోజంతా శక్తివంతంగా ఉంచడమే కాకుండా మిమ్మల్ని మీ మూడ్ ని బాగు చేస్తుంది. మీరు మంచి అనుభూతి చెందుతూ.. నిద్రలో శరీరంలో ఉత్పత్తి అయ్యే కొన్ని హార్మోన్లు కణాలను సరిచేయడం ద్వారా శరీరం శక్తి వినియోగాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి.






సీడీఓ ప్రకారం.. రాత్రికి ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే హానిని తెలుసుకున్న తర్వాత, ఏ వయస్సులో ఉన్న వ్యక్తి ఎన్ని గంటలు నిద్రపోవాలో ఇప్పుడు తెలుసుకుందా.. నేషనల్ స్లీప్ ఫౌండేషన్ తన అధ్యయనంలో ఎవరూ ఎన్ని గంటలు నిద్రపోవాలనే వివరాలు ఇలా ఉన్నాయి.

- 0-3 నెలలు: నిద్ర సమయం 14 నుంచి 17 గంటలు ఉండాలి.
- 4-11 నెలలు: 12 -15 గంటలు నిద్రించాలి.
- 14-17 సంవత్సరాలు: 8 -10 గంటలు. 7 గంటల కంటే తక్కువ,11 గంటలకు మించకూడదు.
- 18- 25 సంవత్సరాలు: 7 -9 గంటలు. 6 గంటల కంటే తక్కువ,11 గంటలకు మించకూడదు.
- 26- 64 సంవత్సరాలు: 7 నుంచి 9 గంటలు.
- 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ: 7 నుంచి 8 గంటలు.

కానీ కొంతమందికి వారి బిజీ లైఫ్‌స్టైల్ లేదా అలవాట్ల వల్ల తగినంత నిద్ర లేనప్పుడు.. వారికి కార్డియోవాస్క్యులర్ డిసీజ్, హై బ్లడ్ ప్రెజర్, డయాబెటిస్, ఒబేసిటీ, డిప్రెషన్, హార్ట్ ఎటాక్, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.





# సినిమా



# శిల్పా షిండేపై ఎన్జీవో ఆగ్రహం కారణమేంటి?

ప్రముఖ టెలివిజన్ నటి శిల్పా షిండే చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దాదాపు పదేళ్ల క్రితం ఒక నిర్మాతపై తాను అబద్ధపు లైంగిక వేధింపుల కేసును పెట్టానని ఆమె స్వయంగా ఒప్పుకోవడంతో వివాదం మొదలైంది. ఈ నేపథ్యంలో తప్పుడు కేసు నమోదు చేసినందుకు ఆమెను తక్షణమే అరెస్ట్ చేయాలని పురుషుల హక్కుల ఎన్జీవో డిమాండ్ చేస్తోంది. వివరాల్లోకి వెళితే, 'భాభీజీ ఘర్ పర్ హైన్!' సీరియల్‌తో ప్రసిద్ధి చెందిన శిల్పా షిండే, ఇటీవల కమెడియన్ భారతీ సింగ్, హర్ష్ లింబాచియా హోస్ట్ చేసిన ఒక పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2017లో నిర్మాత సంజయ్ కోహ్లిపై తాను తప్పుడు లైంగిక వేధింపుల కేసు పెట్టానని అంగీకరించారు. "కాంట్రాక్ట్ వివాదాలు, చెల్లింపులలో జాప్యం కారణంగా నాకు వేరే మార్గం కనిపించలేదు. అందుకే ఆ కేసు పెట్టాను. అది అబద్ధం అని మొదటిసారి ఒప్పుకుంటున్నాను" అని ఆమె తెలిపారు. రావాల్సిన డబ్బులు అందాక కోర్టు బయటే కేసును పరిష్కరించుకున్నామని వివరించారు. శిల్పా షిండే ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే, ఢిల్లీకి చెందిన 'ఎన్సీఎంఇండియా కౌన్సిల్ ఫర్ మెన్ అఫైర్స్' అనే పురుషుల హక్కుల సంస్థ స్పందించింది. "డియర్ ముంబై పోలీస్, నిర్మాతపై తప్పుడు లైంగిక వేధింపుల కేసు పెట్టినందుకు శిల్పా షిండేను దయచేసి అరెస్ట్ చేయండి అని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. నిజమైన బాధితులను రక్షించే చట్టాలను ఇలా దుర్వినియోగం చేయడాన్ని అరికట్టాలని వారు కోరుతున్నారు. ఈ వ్యాఖ్యలపై మిశ్రమ స్పందనలు వస్తున్నాయి. కొందరు ఆమెను విమర్శిస్తుండగా, నటి బెబికా ధుర్వే వంటి వారు నిజం చెప్పినందుకు ధైర్యవంతురాలని ప్రశంసించారు. ప్రస్తుతం శిల్పా, నిర్మాత కోహ్లి కుటుంబంతో సత్సంబంధాలనే కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.





అద్భుతమైన ఎరుపు రంగు గౌనులో మెరిసిపోతున్న కృతి శెట్టి, తన అందంతో అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోషూట్‌లో ఆమె ఎంతో గ్రేస్‌ఫుల్‌గా కనిపిస్తూ, ఆధునిక గ్లామర్‌కు సరికొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసుకున్న కృతి శెట్టి, 2003 సెప్టెంబర్ 21న మంగళూరులో జన్మించారు. 17 ఏళ్ల వయసులోనే 'ఉప్పెన' (2021) సినిమాతో వెండితెరకు పరిచయమై, తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడమే కాకుండా, ఫిల్మ్‌ఫేర్ బెస్ట్ ఫిమేల్ డెబ్యూ అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత 'శ్యామ్ సింగ రాయ్', 'బంగార్రాజు', 'కస్టడీ' వంటి పలు చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల 'A.R.M' (అజయంతే రండం మోషణం) సినిమాతో మలయాళంలోకి కూడా అడుగుపెట్టిన కృతి, ప్రస్తుతం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్', 'జీని' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో పాటు, తన బాలీవుడ్ ఎంట్రీ కోసం కూడా సిద్ధమవుతున్నారు.

## 'పెద్ది'కి పవన్ విషెస్.. థాంక్స్ చెప్పిన చరణ్




రామ్ చరణ్ అభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూసిన రోజు వచ్చేసింది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్లతో.. 'పెద్ది' థియేటర్‌లలో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ సెలబ్రిటీలు విషెస్ చెబుతున్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'పెద్ది' టీమ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ మేరకు తన సొంత నిర్మాణ సంస్థ 'పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన రామ్ చరణ్ పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో 'పెద్ది' సినిమా అన్ని ఆటంకాలను దాటుకొని విజయం సాధించాలని పవన్ ఆకాంక్షించారు. చిన్నప్పుడు రామ్ చరణ్‌ను ఆయన ఆశీర్వదిస్తున్న ఫొటోతో ప్రారంభమైన ఓ వీడియోను 'పవన్‌కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' షేర్ చేసింది. ఈ వీడియోను రీ షేర్ చేసిన చరణ్.. 'మీ మాటలు నాకు, పెద్ది టీమ్‌కు ఎంతో విలువైనవి. మాపై మీకున్న ప్రేమ, మద్దతుకు కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. మరోవైపు, పవన్ సతీమణి అన్నా కొణిదెల కూడా 'పెద్ది' టీమ్‌కు విషెస్ చెప్పారు. ఈ మూవీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**దిల్లీ ఎపిసోడ్‌పై జానీ మాస్టర్ పోస్ట్..**

ఈ సినిమా మొత్తానికి దిల్లీ ఎపిసోడ్ హైలైట్‌గా నిలుస్తుందని మొదటి నుంచీ టీమ్ చెబుతూనే ఉంది. తాజాగా కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ పోస్ట్ పెట్టారు. దిల్లీ ఎపిసోడ్ మొత్తం భావోద్వేగాలతో, మాస్ యాక్షన్‌లతో నిండిపోతుందని చెప్పారు. బుచ్చిబాబు ఈ సన్నివేశాలను అద్భుతంగా చిత్రీకరించారని తెలిపారు. తాను ఈ సినిమాలో భాగం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆ ఎపిసోడ్ షూటింగ్‌లో రామ్ చరణ్‌తో కలిసి దిగిన ఫొటోలను జానీ మాస్టర్ పంచుకున్నారు.

## ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్న రాఘవ లారెన్స్ కూతురు





కొరియోగ్రాఫర్, హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా మల్టీ టాలెంట్ చాటుకున్న రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4', లోకేష్ కనగరాజ్ 'బెంజ్', ప్రతిష్ఠాత్మక 'కాలభైరవ' చిత్రాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే, లారెన్స్ కుటుంబం నుంచి మరో వ్యక్తి సినీ రంగప్రవేశం చేయబోతుండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. లారెన్స్ కూతురు రాఘవి ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతోంది. అయితే, చాలా మంది స్టార్ల పిల్లల్లాగా హీరోయిన్‌గా కాకుండా.. లారెన్స్ కూతురు రాఘవి ఏకంగా దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతుండటం విశేషం. రాఘవికి చిన్నప్పటి నుండే సినిమా మేకింగ్ పట్ల ఆసక్తి ఉంది. దీంతో, ఆమె అమెరికా వెళ్లి డైరెక్షన్ టెక్నాలజీలో ప్రొఫెషనల్ కోర్సు పూర్తి చేసింది. సాధారణంగా ఎవరైనా దర్శకులు కావాలంటే పెద్ద డైరెక్టర్ల దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసి అనుభవం సంపాదిస్తారు. కానీ రాఘవి మాత్రం ఎలాంటి ముందస్తు ఎక్స్‌పీరియన్స్ లేకుండా, నేరుగా మెగాఫోన్ పట్టేందుకు సిద్ధమై భారీ రిస్క్ తీసుకోబోతోంది. కూతురి నిర్ణయానికి లారెన్స్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, ఈ మొదటి సినిమాను తన సొంత డబ్బులతోనే నిర్మించడానికి కథను కూడా సిద్ధం చేశారు. ఇప్పటికే తన తమ్ముడు ఎల్విన్ లారెన్స్‌ను హీరోగా సపోర్ట్ చేస్తున్న లారెన్స్, ఇప్పుడు కూతురిని కూడా డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ తన ఫ్యామిలీ నుంచి కొత్త టాలెంట్‌ను పరిశ్రమకు అందిస్తున్నారు.



## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డ్యాన్స్ మాస్టర్ పండు

ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పండు (జి. షణ్ముఖ) రోడ్డు ప్రమాదానికి గురైన వార్త బుల్లితెర వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. విశాఖపట్నం జిల్లా ఆనందపురం వద్ద నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అతడి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. తాజాగా అతడి ఆరోగ్య పరిస్థితిపై విశాఖలోని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మీడియాకు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో పండు రెండు కాళ్లకు చాలా తీవ్రమైన గాయాలు అయ్యాయని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నామని, అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం అతడి కాళ్లకు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ అనంతరం పండు కనీసం ఆరు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకుంటేనే మళ్లీ కోలుకుని, సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. మరోవైపు, ఈ ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై ఆనందపురం పోలీసులు ఆసుపత్రికి చేరుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పండు త్వరగా కోలుకోవాలని అతడి అభిమానులు, బుల్లితెర ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.




## ప్రియురాలిని పెళ్లి చేసుకోనున్న ఆమిర్‌ఖాన్..?

ప్రముఖ నటుడు ఆమిర్‌ఖాన్ త్వరలోనే మరో వివాహం చేసుకోనున్నట్టు వార్తలొస్తున్నాయి. ప్రియురాలు గౌరీ స్ప్రాట్‌తో ఆయన పెళ్లి జులై 5న జరగనుందని బాలీవుడ్ వర్గాల సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో ఈ వేడుకను ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన లేదు. గతేడాది.. తన 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో తన రిలేషన్ గురించి తొలిసారిగా బయటపెట్టారు ఆమిర్. అప్పటికే ఏడాదిన్నర నుంచి ఆమెతో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఆమెను మీడియాకు పరిచయం చేస్తూ తనకెంతో మద్దతు ఇస్తుందని తెలిపారు. తమ దృష్టిలో వివాహమంటే రెండు మనసుల కలయిక అని, అలా చూస్తే తాము పెళ్లి చేసుకున్నట్టేనని అప్పుడు వ్యాఖ్యానించడం గమనార్హం. గౌరి విషయానికొస్తే.. కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణ సంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారామె. తొలుత రీనా దత్తాను వివాహం చేసుకున్నారు ఆమిర్. వీరికి ఇద్దరు సంతానం. రీనాతో విడాకుల అనంతరం.. కిరణ్ రావును పెళ్లి చేసుకున్నారాయన. వీరికి ఓ కుమారుడు. 2021లో కిరణ్‌తో విడాకులు తీసుకున్నారు. మరోవైపు, గౌరికి కూడా ఓ కుమారుడు ఉన్నాడు.

## రణ్‌వీర్‌పై 'నిషేధం' ఎత్తివేత..

### 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ' అధికారిక ప్రకటన

కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన రణ్‌వీర్ సింగ్ 'డాన్ 3' అంశం ఓ కొలిక్కి రానుంది. ఆయనపై విధించిన నాన్ కోఆపరేషన్ ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్' బుధవారం వెల్లడించింది. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు బీఎన్ తివారీ ఓ ప్రకటనను విడుదల చేశారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రణ్‌వీర్ 'ఎఫ్‌డబ్ల్యూఐసీఈ'కి లీగల్ నోటీసులు పంపిన అనంతరం ప్రెస్‌మీట్ నిర్వహించిన సంస్థ నిషేధాన్ని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఎఫ్‌డబ్ల్యూఐసీఈ చీఫ్ అడ్వైజర్, ఫిల్మ్‌మేకర్ అశోక్ పండిట్ ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నిషేధాన్ని ఉపసంహరించుకోవాలని రణ్‌వీర్ కోరినట్లు తెలిపారు. ఈ అంశంపై చిత్రబృందంతో చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని తాము రణ్‌వీర్‌కు విజ్ఞప్తి చేసినట్లు అశోక్ చెప్పారు. ఇండస్ట్రీలో ఎవరిపైనా నిషేధం విధించే హక్కు తమకు లేదని స్పష్టం చేశారు. దీనిపై రణ్‌వీర్ నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.